# కువైట్: వేధింపులకు గురౌతున్న గృహ సంబంధ కార్మికులకు దిక్కేది?

### దుష్ప్రవర్తన, దోపిడీలకు గురి కాకుండా, వారికి కరువౌతున్న రక్షణ

(కువైట్ నగరం, అక్టోబరు 6, 2010) - తమను వేధిస్తున్న యజమానుల అసభ్య ప్రవర్తన నుండి తప్పించుకోవడానికి ప్రయత్నిస్తున్న గృహసంబంధ కార్మికులు, "పరారీ" ఆరోపణలు ఎదుర్కొంటున్నారనీ, తమ పని నుండి మరొక ఉద్యోగానికి మారడానికి తమ యజమానుల అనుమతి వారికి లభించడంలేదనీ, ఈ రోజు విడుదలైన నివేదిక లో మానవ హక్కుల కాపలా విభాగం తెలిపింది. వలస వెళ్ళిన గృహసంబంధ కార్మికులకు వారి జీతాలు కూడా ఇవ్వని , ఒక సెలవు దినం కూడా ఇవ్వకుండా రోజంతా పని చేయించుకునే, వారికి కనీసం ఆహారం కూడా ఇవ్వని, లేదా వారిని లైంగికం గా వేధింపులకు గురిచేస్తున్న యజమానుల నుండి కనీస రక్షణ కూడా కరువౌతోంది.

"అన్ని ప్రక్కలా గోడలే": కువైట్ యొక్క స్పాన్సర్షిప్ వ్యవస్థ ద్వారా వలస వచ్చిన గృహసంబంధ కార్మికుల దోపిడీ" అనే 97 పేజీల నివేదిక, ఏ విధంగా కార్మికులు అసభ్య వేధింపులకు గురిచచేసే యజమానుల వలలో చిక్కుకుంటున్నరో, ఆ తరువాత యజమాని అనుమతి లేకుండా ఉద్యోగాన్ని విడిచిపెట్టినందుకు నేరారోపణలనెదుర్కొని మూల్యం చెల్లిస్తున్నరో వివరించింది. ప్రభుత్వ అధికార వర్గాలు, పరారైనట్లు ఆరోపించబడిన కార్మికులను నిర్బంధించడం, అనేక సందర్భాలలో వారు వేధింపులకు గురై చట్టపరంగా న్యాయం కోరినవారైనా కువైట్ నుండి బలవంతం గా పంపివేయడం జరుగుతోంది.

మానవ హక్కుల కాపలా విభాగం (హ్యూమన్ రైట్స్ వాచ్)లో, మిడిల్ ఈస్ట్ (మధ్య ప్రాచ్యం)డైరక్టరు, శారా లే విట్సన్, "కువైట్ లో (కార్మికుల) అన్ని పత్రాలూ యజమానుల అధీనం లోనే ఉంటాయి" అని చెప్పారు. "వేధింపులకు లోనైన కార్మికులు తప్పించుకోడానికి గానీ, ఫిర్యాదు చెయ్యడానికి గానీ ప్రయత్నిస్తే వారిపై సులభంగా పరారైనట్లు ఆరోపించేందుకు, వారిని దేశం నుంచి పంపించేసేందుకు చట్టం వారి పని సులభతరం చేస్తుంది". యజమానుల దయాదాక్షిణ్యాలపై ఆధారపడటమో లేదా వారిని మంచి చెసుకోకపోతే బాధలకు గురవడమో తప్ప మరో మార్గం లేని స్థితిలో ప్రభుత్వం కార్మికులను వదిలేసింది.

మధ్య ప్రాచ్యం లోనే పొరులు, గృహసంబంధ కార్మికుల నిష్పత్తి అత్యధికంగా గల దేశమైన కువైట్, తాను ఫిబ్రవరి 2011 నుండీ సమర్పణ వ్యవస్థ (స్పానర్షిప్ సిస్టం)ను నిషేధిస్తున్నట్లు, యజమాని ఆధారిత వ్యవస్థ స్థానం లో ప్రభుత్వ అజమాయిషీ లో నడిచే ఉద్యోగాధికారిక వర్గం ఏర్పాటు చెస్తున్నట్లు సెప్టెంబరు 26, 2010 న ప్రకటించింది. ఇది చలా ముఖ్యమైన సంస్కరణే కాగా మరి దేశం లోని వలస కార్మికులకు ఏయే చట్టపరమైన రక్షణలు కల్పిస్తారో ఆ వివరాలేమీ ఇవ్వలేదు, అంతేకాక అసలు ఆ సంస్కరణలు గృహసంబంధిత కార్మికులకు వర్తిస్తాయో లేదో కూడా స్పష్టం చెయ్యలేదు. దేశంలోని 6 లక్షల 60 వేలమందికి పైబడిన గృహసంబంధిత కార్మికులు ఈ చిన్న గల్ఫ్ దేశంలోని 13

లక్షల మంది పౌరులలో మూడింట సుమారు ఒక వంతు ఉన్నారు. ఐనప్పటికీ, ఇతర కార్మికులందరి రక్షణకై ఉన్న శ్రామిక చట్టాలలో ఈ గృహసంబంధిత కార్మికులు చేర్చబడలేదు. ఇటీవలే ఫిబ్రవరి 2010 లో ఆమోదించిన, ప్రైవేటు రంగానికి సంబంధించిన శ్రామిక చట్టం లో కూడా గృహసంబంధ కార్మికులను శాసనకర్తలు చేర్చక పోవడంతో, ఆ చట్టం గృహసంబంధమైన పనికి వర్తించడంలో విఫలం అయ్యింది.

"వేధించే యజమాని నుండి పారిపోవడాన్ని చట్టవ్యతిరేక చర్యగా పరిగణించకూడదు" - ఇది గృహసంబంధ కార్మికులకు సలహాదారుగా ఉన్న, తన పేరు వెల్లడించదానికి ఇష్టపడని ఒక కార్యకర్త మాటలు. "ఆ పారిపోయిన ఆడపిల్లలు ఇలా అంటారు - "నాకు ఆ ఇంట్లో యేమి జరిగిందో మీకు తెలుసా? వాళ్ళూ నన్ను కొట్టారు, నాపై ఉమ్మారు...నా మీద కేసు ఎలా పెడతారు? అని."

మానవహక్కుల కాపలా విభాగం సేకరించిన సమాచారం బట్టీ, శ్రీలంక, ఇండోనేషియా, ఫిలిప్పిన్స్, ఇథియొపియాల నుండి వచ్చిన గృహసంబంధ కార్మికులు 2009 సంవత్సరం లో 10 వేల ఫిర్యాదులకు పైగా కువైట్ లోని తమతమ దౌత్య కార్యాలయాల్లో చేసారు.

కువైట్ ప్రభుత్వం ప్రస్తుతపు స్పాన్సర్షిప్ వ్యవస్థలో చేపడుతున్న సంస్కరణలో (యజమాని నుండి) " పారిపోవడాన్ని" చట్ట అతిక్రమణగా చూడటాన్ని తొలగించే దిశగా చర్యలు చేపట్టాలనీ, అలాగే తమ యజమానుల ఒప్పుదల లేకుండా ఉద్యోగం మారేందుకు కార్మికులను అనుమనితించాలనీ మానవహక్కుల కాపలా విభాగం పేర్కొంది.

నేపాల్ కి చెందిన గృహసంబంధ కార్మికురాలు 23 సంవత్సరాల తిల్ కుమారి పన్, తాను జీతం, భత్యం లేకుండా 13 నెలలు పని చేసినట్లు హ్యూమన్ రైట్స్ వాచ్ కు తెలిపింది. నేపాల్ కు తన తండ్రికి గుండెకు చెందిన శస్త్ర చికిత్స అవసరమని, కనుక తాను నేపాల్ తిరిగి వెళ్ళిపోవడానికై తన జీతం డబ్బు ఇవ్వమని ఆమే ఎన్నోసార్లు తన యజమానులను అడిగిందని తెలుస్తోంది. తన యజమానులు తన జీతమిచ్చే ఏర్పాటు చెయ్యడం కొసం 10 నెలలు వేచి చూసాక, ఇక సహాయానికై పోలీసులను ఆశ్రయించినట్లు, ఐతే వారు తనను నిలిపివేసినట్లు ఆమె చెప్పింది. "ఆ పోలీస్ స్టేషను నుండి సి.ఐ.డి.( క్రిమినల్ ఇన్వెస్టిగేషన్ డిపార్టుమెంటు) కు వెళ్ళవలసివచ్చింది. బాబా, మామ (నా యజమానులు) నాపై పోలీస్ కేసులు పెట్టారు." అని ఆమె చెప్పింది.

"అన్ని ప్రక్కలా గోడలే" అనే నివేదికకు ఆధారం 49 మంది గృహసంబంధ కార్మికులు, కువైట్ లోని వారివారి దేశాల దౌత్య కార్యాలయాలలోని ప్రతినిధులు, శ్రామిక మరియూ సాంఘిక వ్యవహారల మంత్రిత్వశాఖ,

ఆంతరంగిక మంత్రిత్వశాఖ తో సహా కువైట్ ప్రభుత్వాధికారులు, ఇంకా యజమానులూ, స్థానిక మానవహక్కుల, పౌర సంఘాల ప్రతినిధులూ, న్యాయవాదులూ, విద్యావేత్తలతో కూడా హ్యూమన్ రైట్స్ వాచ్ భేటీ అయ్యింది.

జీతాలు ఇవ్వకపోవడం, సెలవు ఇవ్వడానికి నిరాకరణ, భౌతికంగా లేదా లైంగికంగా దాడులు వంటి వాటికి తమ యజమానులు తమను గురిచేస్తున్నా వేరువేరు వేధింపు చర్యలను గృహసంబంధ కార్మికులు ఈ ముఖాముఖిలో ఏకరువు పెట్టారు. కానీ, తాము తమ ఫిర్యాదులను ముందుకు తీసుకు వెళ్ళడం అసంభవమైన పనిగా తాము తెలుసుకున్నట్లు తెలిపారు.

తాము వారాల లేదా నెలల తరబడి క్రిక్కిరిసిన తమ దౌత్యకార్యాలయపు పైకప్పు క్రింద తమ సమర్పకుడి (స్పాన్సరర్) తో సంప్రదింపులు లేదా ఒక సాగదీయబడిన చట్టపరమైన కేసు జరుగుతుండగా - నిరీక్షించగలిగితే, తాము కేవలం ఒక చట్టపరమైన హక్కును సాధించగలమని వారు తెలుసుకున్నారు. ఒక గృహసంబంధ కార్మికురాలి చట్టపరమైన వలస కార్మిక వాస్తవ్యపు హోదాను రద్దు చెయ్యడానికి, తద్వార తన హక్కును ఆమె తిరిగి పొందే తీర్మానానికై వేచి చూసే కాలంలో పనిచేసి సంపాదించుకుని ఇంటికి డబ్బు పంపే చట్టబద్ధమైన దారిని మూసివేయడానికి యజమాని నుండి ఆమె పై ఒక "పరారీ" ఫిర్యాదు చాలు.

"స్వదేశంలోని తమ కుటుంబాలను పోషించుకోవడం కోసమే గృహసంబంధ కార్మికులు తరచూ తాము సంపాదించుకొనే జీతాలపై ఆధారపడతారు." అని విట్సన్ అభిప్రాయం." ఈ కార్మికులు తాము పని చేసుకునేందుకు, కనీసం స్వేఛ్ఛగా సంచరించేందుకు అవకాశం కూడా లేక అలా క్రిక్కిరిసిన శిబిరాలలో నెలల తరబడి నిరీక్షించరాదు; అప్పటికే వారు తమ అతిక్రమణను అనుభవించి ఉన్నవారు."

తమ కూలీ (జీతాలు) తాము సాధించుకోవడం కోసం, శ్రామిక చట్టాలలో చేరని గృహసంబంధ కార్మికులు, ఎంతో కష్టాలతో కూడిన చట్టపరమైన పోరాటాలను ఎదుర్కొంటున్నారు.

వ్యక్తిగతమైన గృహాలలోనుండి చాలా పరిమితమైన ఆధారాలే లభ్యం కావడం వల్ల, కార్మికులపట్ల దోపిడీ ని లేదా వేధింపులను ఋజువు చేయడం కష్టసాధ్యమవుతోంది. దేశాలలో ఒక వైపు వలస కార్మికుల జనాభా అత్యధికంగా ఉన్నప్పటికీ, అంతేకాక కూలి కి సంబంధించిన ఫిర్యాదులే కార్మికుల ఫిరియాదు పట్టికలో తలమానికం గా ఉన్నప్పటికీ, కువైట్ సత్వర న్యాయాన్నిచ్చే ఏ విధమైన న్యాయస్థానాలనూ ఏర్పాటు చెయ్యలేదు. సుధీర్ఘమైన నిరీక్షణలో, తమకున్న హక్కులు, అవకాశాలపట్ల సరైన అవగాహనాలోపం, అలాగే, న్యాయం గెలుచుకునేందుకు మృగ్యమైన అవకాశాలు, వీటి ఫలితంగా ఎందరో కార్మికులు తమ న్యాయబద్ధమైన హక్కుల సాధనకు తిలోదకాలిచ్చేలా చేస్తున్నాయి.

ఒకవేళ గృహసంబంధ కార్మికులు తమ హక్కులను సాధించుకునే ప్రయత్నమేదీ చెయ్యనప్పటికీ, అప్పుడూ వారు దేశం విడిచిపెట్టడానికి దీర్ఘ ఆలస్యాన్ని భరించక తప్పడంలేదు. హ్యూమన్ రైట్స్ వాచ్ ముఖాముఖిలో

పాల్గొన్న కార్మికులలో అతికొద్దిమంది మాత్రమే తాము కువైట్ విడిచి వెళ్ళాక తమ పూర్వ యజమానులనుండి తమ పాస్పోర్ట్లు తిరిగి పొందగలిగారు. తమ స్వదేశాలకు కార్మికుల తిరుగు ప్రయాణాన్ని జాప్యం చెయ్యడానికి, దానిని వారితో బేరాలాడే ఒక సాధనం గా ఉపయోగించుకోవడానికీ యజమానులు కార్మికుల పాస్పోర్ట్లను బలవంతంగా స్వాధీనం చేసుకుంతున్నారు. తమను వేధించే యజమానులనుండి పారిపోయిన దృష్టాంతం లోనూ, అలాగే తమ ఒప్పందం పూర్తయ్యాక వెళ్ళిపోయిన సందర్భంలో కూడా కార్మికులు, తమపై తమ యజమానులు "పరారీ" ఫిర్యాదును కనుక ఇస్తే, ప్రభ్త్వ అధికార వర్గాలు తమపై వచిన ఆరోపణలనుండి విముక్తులను చేసేవరకూ కూడా స్వదేశానికి వెళ్ళకుండా మరింత అధిక సమయం వేచి చూడవలసి వస్తోంది.

తమ ఒప్పందం ప్రకారం 2 సంవత్సరాల గడువు కాలం ముగిశాక కూడా తను స్వదేశానికి తిరిగి వెళ్ళడానికి తన యజమాని తనకు అనుమతి ఇవ్వలేదనీ, తను అతడి నుండి పారిపోతే తన పాస్పోర్టు తిరిగి ఇవ్వడానికి నిరాకరించాడనీ ఒక కార్మికులను త్రిప్పి పంపివేసే ప్రభుత్వ కేంద్రం వద్ద చేసిన ఇంటర్వ్యూ లో నూర్ డబ్ల్యూ అనే ఇండోనేషియా కార్మికురాలు చెప్పింది. "నేను మా ఎంబసీ కి వెళ్ళాను. వాళ్ళు అమ్మ( నా యజమాని) ను అక్కడకు పిలిపించారు. అప్పటికీ అమ్మ నా పాస్పోర్టు తిరిగి ఇవ్వననే అంది. దాంతో నేను బలవంతంగా వెళ్ళిపోవలసి వచ్చింది." అని ఆమె చెప్పింది.

"జీతం లేకుండా బలవంతంగా పనిలో నియోగింపబడినవాళ్ళు, సరైన తిండికి కూడా నోచుకోనివాళ్ళు, లేదా మానవాతారహిత ప్రవర్తనకు గురైనవాళ్ళు నిలిపివేత కేంద్రాలకు, కారాగారలకు వెళ్ళే పరిస్థితి ఉండరాదు, లేదా తిరిగి పంపించే ఉత్తర్వుల ద్వారా వేనక్కు పంపరాదు." అని విట్సన్ అభిప్రాయము. " యజమానుల వేధింపుల గురించి ఫిర్యాదు చేసిన కార్మికులకు ప్రభుత్వం ఆశ్రయం ఇవ్వాలి, అలాగే దుష్ప్రవర్తనకు గురైన స్త్రీలకు కూడ యజమానులు కల్గించే చట్టపరమైన ఆటంకాలను, చిక్కులను తొలగించాలి.

ప్రస్తుతం కువైట్ ప్రభుత్వం 50 పడకల ప్రవాసాన్ని ఒకదానిని గృహసంబంధ కార్మికుల కోసం నిర్వహిస్తోంది. దానికి కూడా ఆయా దేశాల దౌత్యకార్యాలయాలు తమ కార్మికులను పోలీసులు వారిపైనున్న నేరారోపణలన్నింటినీ ఎత్తివేసాక మాత్రమే - అక్కడకు పంపించగలవు. అంటే, ఈ ప్రభుత్వ సదుపాయాన్ని ఉపయోగించుకొవడానికి స్త్రీలు ఎంత దీర్ఘకాలం తమతమ దౌత్యకార్యాలయ ప్రవాస కేంద్రాలలో వేచియుండాలో తెలుస్తుంది.

"నీతిహీనులైన యజమానులు గృహసంబంధ కార్మికులను దోపిడీకి గురి చేస్తుండగా, ఇంకా ప్రభుత్వం కూడా ఆ కార్మికులను మరింతగా శిక్షించరాదు" అని విట్సన్ అన్నరు." ప్రభుత్వాధికారులు గత కొన్ని సంవత్సరాలుగా ' కాఫాలా'(KAFALA) సంస్కరణను గురించి చర్చిస్తున్నారు; కాని ఇక కాగితంపై గాక, ఆచరణలో ఆ చర్యలను చేపట్టవలసిన సమయం వచ్చింది."

" అన్ని ప్రక్కలా గోడలే, కువైట్ యొక్క స్పాన్సర్షిప్ వ్యవస్థ ద్వారా వలస వచ్చిన గృహసంబంధ కార్మికుల దోపిడీ" అనే నివేదిక చదవాలంటే క్రింది ఇంటర్నెట్ సైట్ ను సంప్రదించండి.

http://www.hrw.org/xxxxxxx

మధ్య ప్రాచ్యంలో గృహసంబంధ కార్మికులపై హ్యూమన్ రైట్స్ వాచ్ యొక్క మరింత సమాచారంకొసం చూడండి :

"లెబనాన్: దోపిడీకి గురవుతున్న గృహసంబంధిత కార్మికులకు రక్షణ కల్పించలేకపోతున్న న్యాయ వ్యవస్థ."
(http://www.hrw.org/en/news/2010/09/15/lebanon-judiciary-failing-protect-domestic-workers)

మధ్య ప్రాచ్యం లో గృహసంబంధ వలస కార్మికుల రక్షణ.:
(http://www.hrw.org/node/90055)

సౌదీ అరేబియా, కువైట్, లెబనాన్ మరియూ యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ లో దోపిడీ, హింసలకు గురవుతున్న శ్రీలంక నుండి వలస వచ్చిన గృహసంబంధ కార్మికులు:
(http://www.hrw.org/en/reports/2007/11/13/exported-and-exposed-1)

**మరింత సమాచారం కోసం సంప్రదించంది:**


కువైట్ నగరంలో సార లే విట్సన్ (ఇంగ్లిష్) +1-718-362-0172 (మొబైల్); or whitsos@hrw.org
కువైట్ నగరంలో ప్రియాంక మోటపర్తి (ఇంగ్లిష్) +1-917-744-4004 (మొబైల్); or +965-6004-3704 (మొబైల్); or motapap@hrw.org
కువైట్ నగరం లో నిషా వారియా (ఇంగ్లిష్ మరియూ గుజరాతి) +1-917-617-1041 (మొబైల్); or varian@hrw.org
అమ్మన్ లో, ఫదీ అల్ కాదీ ((అరబిక్ మరియూ ఇంగ్లిష్) +962-79-699-2396 (మొబైల్); or alqadif@hrw.org
మ్యూనిక్ లో, క్రిస్టోఫ్ విల్కీ (ఇంగ్లిష్, అరబిక్ మరియూ జర్మన్) +49-891-392-6193 or wilckec@hrw.org